
తన ఓటు హక్కును వినియోగించుకున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్‌గౌడ్


నార్సింగిలో ఓటు వేసిన మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటేష్‌యాదవ్, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు నర్సింహా తదితరులు


ఓటు హక్కు వినియోగించుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అన్నపురెడ్డి భీమార్జున్‌రెడ్డి తదితరులు


ఓటు వేసిన మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు


నార్సింగిలో పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు


చిత్రపురి కాలనీలో పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


మార్కండేయనగర్‌లో ఉత్సాహంగా ఓటు వేసిన యువత


బాబుల్‌రెడ్డినగర్‌లో తమ ఓటును సద్వినియోగం చేసుకున్న యువత


మొదటిసారి తండ్రితో కలిసి ఓటు హక్కును వినియోగించుకుంటున్న యువకుడు


ఆర్బీనగర్‌లో ఓటు వేసిన కౌన్సిలర్ భారతమ్మ తదితరులు


నార్సింగిలో పోలింగ్ సరళిని తెలుసుకుంటున్న కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రంజిత్‌రెడ్డి తదితరులు


ఓటు వేసిన మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి కుటుంబం, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంజన్‌కుమార్‌గౌడ్


పుప్పాలగూడలో బారులు తీరిన ఓటర్లు


వికలాంగుడిని పోలింగ్ కేంద్రానికి తీసుకొస్తున్న సిబ్బంది


నార్సింగిలో ఓటు వేసిన కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్‌యాదవ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్


నెక్నాంపూర్‌లో ఓటింగ్‌లో పాల్గొన్న బీఆర్‌ఎస్ నాయకులు తలారి మల్లేష్ తదితరులు


మణికొండలో ఓటు వేసిన కాంగ్రెస్ నాయకులు కిరణ్‌కుమార్, సాయిరెడ్డి తదితరులు



పిఅండ్‌టి కాలనీలోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శిస్తున్న బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

చైతన్యం కల్పించినా తీరుమారని ఓటరు


గాలిదొడ్డిలో ఓటు వేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ రేఖ యాదగిరి


పుప్పాలగూడలో ఓటు వేసిన మణికొండ మున్సిపల్ చైర్మన్ నరేందర్‌ముదిరాజ్

రాజేంద్రనగర్: ఏ ఎన్నికలు జరిగినా ప్రతి ఏడాది నగర ఓటర్ల తీరు మాడటం లేదు. గత అసెంబ్లీ ఎన్నికల్లో 50శాతం కంటే తక్కువగా నగరంలో ఓటింగ్ శాతం నమోదు కావటంతో అధికారులు ఓటింగ్ శాతం పెంచేందుకు మూడు నెలల ముందునుంచే ఎన్నో చైతన్య కార్యక్రమాలు నిర్వహించినా ఫలితం మాత్రం రావటం లేదు. దీంతో నగర ఓటర్ల తీరుపై అధికారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.... రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో సోమవారం నిర్వహించిన లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం 53.13 శాతం ఓటింగ్ నమోదైంది. గండిపేట్, శంషాబాద్, రాజేంద్రనగర్ మండలాలో మొత్తం 6,12,170 మంది ఓటర్లలో 3,25,246 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఓటింగ్ ప్రక్రియ కొనసాగింది. అయితే సాయంత్రం 6 గంటల్లోపు క్యూ లైన్లలో ఓటర్లకు ఓటు వేసేందుకు అధికారులు అనుమతి ఇచ్చారు. శంషాబాద్, రాజేంద్రనగర్, గండిపేట్ ప్రాంతాల్లో 6.35 గంటల వరకు ఓటింగ్ ప్రక్రియ సాగింది. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని పల్లవి స్కూల్‌లో ఉదయం ఈవీఎం మిషన్ మోరాయించడంతో అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు చేపట్టారు. అనంతరం ఓటింగ్ ప్రక్రియ కొనసాగింది. చేవెళ్ల పార్లమెంటు ఎన్నికల ఓటింగ్‌ను రిటర్నింగ్ అధికారి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక రాజేంద్రనగర్ నారం గెస్ట్‌హౌజ్ నుంచి పర్యవేక్షించారు. అక్కడి నుంచే ఆయన అధికారులు, సిబ్బందికి సూచనలు, సలహాలు చేశారు. రాజేంద్రనగర్, మైలార్‌దేవ్‌పల్లి, అత్తాపూర్ పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, కార్పొరేటర్లు తోకల శ్రీనివాస్ రెడ్డి, అర్చన జయప్రకాశ్, సంగీత గౌరీ శంకర్‌లతో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

కలిసి కట్టుగా వచ్చి ఓటు వేసిన వడ్డెర బస్తీ ప్రజలు.

తమ ఓటును వినియోగించుకునేందుకు వారంతా కలిసి కట్టుగా పోలింగ్ కేంద్రానికి వచ్చారు. ఓటు వేసి అందరూ కలిసి సిరా చుక్క చూపుతూ నలుగురికి ఆదర్శంగా నిలిచారు. రాజేంద్రనగర్ వడ్డెరబస్తీకి చెందిన దాదాపు 100 మంది ఓటు వేసేందుకు సోమవారం రాజేంద్రనగర్ ప్రభుత్వ కళాశాల ప్రాంగణంలోని పోలింగ్ బూత్ కాలినడకన తరలివచ్చారు. మహిళలు, పురుషులు, యువతీ, యువకులు క్యూ లైన్‌లో నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వడ్డెర బస్తీకి చెందిన వారంతా కలిసి కట్టుగా పోలింగ్ బూత్‌కు రావడాన్ని చూసిన స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇలాంటి చైతన్యం అందరిలో రావాలని పలువురు వెల్లడించారు.

బండ్లగూడలో..

బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో

రాజేంద్రనగర్‌లో 53.13 శాతం పోలింగ్ నమోదు

- ఉదయం ఎక్కువగా.. మధ్యాహ్నం తక్కువగా ఓటింగ్
- వికలాంగులు, వృద్ధుల కోసం వీల్‌చైర్ల ఏర్పాట్లు
- నార్సింగిలో ఓటు హక్కును వినియోగించుకున్న నగర సీపీ శ్రీనివాస్‌రెడ్డి

ఓటింగ్ ప్రశాంతంగా జరిగింది. ప్రజలు ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు క్యూలైన్‌లలో నిలపడ్డారు. అధికారులు, సిబ్బంది, పోలీసులు ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు సదుపాయాలు కల్పించారు. కిస్మత్‌పూర్ ప్రభుత్వ పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అన్నపురెడ్డి భీమార్జున్‌రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నాడు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కార్పొరేషన్ కమిషనర్

బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న పోలింగ్ సరళిని సోమవారం కమిషనర్ బి.శరత్‌చంద్ర పర్యవేక్షించారు. హిమాయత్‌సాగర్, దర్గాఖలీజ్‌ఖాన్, బండ్లగూడ తదితర ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. ఓటర్లు ఎండలో నిలపడకుండా ఉండే విధంగా టెంట్‌లు వేశామన్నారు. మంచినీటి సౌకర్యాలు, టాయిలెట్స్ తదితర సదుపాయాలను కల్పించడం జరిగిందన్నారు.

మణికొండలో...

సోమవారం జరిగిన సార్వత్రిక పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మణికొండ, నార్సింగి మున్సిపాలిటీల పరిధిలో ఉదయం 7 గంటల నుంచి ఓటర్లు పోలింగ్ బూత్‌లకు వచ్చి ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తమ ఓటు హక్కును ఉదయం ఎండ వేడి పెరగక ముందే వినియోగించుకోవాలని ఎక్కువ మంది పోలింగ్ బూత్‌లకు రావటంతో 11 గంటల వరకు క్యూ లైన్‌లు కనిపించాయి. ఆ తరువాత అరకొరగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటర్లకు ఎండవేడిమికి తగలకుండా అధికారులు బూత్‌ల వద్ద టెంట్‌లు, చల్లటి నీరు, వృద్ధులు, వికలాంగులకు ట్రైసైకిల్‌లను ఏర్పాటు చేశారు. మణికొండ, నార్సింగి మున్సిపాలిటీల పరిధిలో స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డి పోలింగ్ సరళిని పరిశీలించారు.

ఓటేసిన ప్రముఖులు

నార్సింగి మున్సిపాలిటీ కోకాపేటలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ జడ్పీటీసీ ముంగి జ్యోతి జైపాల్‌రెడ్డి దంపతులు ఓటు వేశారు. మణికొండ మున్సిపల్ చైర్మన్ కె. నరేందర్ ముదిరాజ్ పుప్పాలగూడలో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. నార్సింగి మున్సిపల్ చైర్‌పర్సన్ డి. రేఖయాదగిరి గాలిదొడ్డిలో ఓటు వేశారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి పుప్పాలగూడలోని పీజీ కళాశాలలో తన కుంటుంబంతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం అక్కడ ఓటింగ్ సరళిని పరిశీలించారు.

మైలార్‌దేవ్‌పల్లిలో...

మైలార్‌దేవ్‌పల్లిలో లోక్‌సభ పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. డివిజన్‌లోని అన్ని పోలింగ్ బూతులలో ఓటింగ్ మందకొడిగా సాగింది. ఎండల తీవ్రతతో మధ్యాహ్నం వరకు నామమాత్రంగా సాగింది. మధ్యాహ్నం తరువాత పోలింగ్ శాతం కొంత మేరకు పెరిగింది. రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి ప్రకాష్‌గౌడ్ మైలార్‌దేవ్‌పల్లి పోలింగ్ బూత్ 377లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. వికలాంగుల కోసం జీహెచ్‌ఎంసీ అధికారులు వీల్ చేర్లను ఏర్పాటు చేశారు. ఓటర్ల ఇబ్బందులు కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నట్లు జీహెచ్‌ఎంసీ అధికారులు తెలిపారు. యువతి యువకులు, మహిళలు, వృద్ధులు, వికలాంగులు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగలేదని మైలార్‌దేవ్‌పల్లి ఇన్‌స్పెక్టర్ మధు తెలిపారు.

శంషాబాద్‌లో 69 శాతం పోలింగ్

శంషాబాద్‌లో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగింది. శంషాబాద్ మున్సిపాలిటీతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉదయం నుంచే ఓటర్లు బారులు తీరారు. మధ్యాహ్నం కొంత మందగించిన సాయంత్రం తిరిగి ఊపందుకుంది. సాయంత్రం ఐదుగంటల వరకు 64.9 శాతం పోలవ్వగా ఆరుగంటల లోపు క్యూలైన్‌లలోకి వచ్చిన వారికి ఓటు వేసే అవకాశం ఇవ్వడంతో అని బూత్‌లలో ఓటింగ్ ప్రక్రియ పూర్తి కావడానికి రాత్రి ఏడున్నర వరకు జరిగింది. మొత్తం 62431 మంది ఓటు హక్కును వినియోగించుకోగా ఓటింగ్ శాతం 69.6 శాతం జరిగినట్లు అధికారులు వెల్లడించారు.

శంషాబాద్ రూరల్‌లో...

శంషాబాద్ రూరల్: మండల పరిధిలో సోమవారం లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. రామంజాపూర్‌లో ఓ వర్గానికి చెందిన ఓటర్లు నగరంలో నివాసముంటూ ఇక్కడ ఓటు వేస్తున్నారని స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో కొద్దిగా గందరగోళం నెలకొనడంతో సమాచారం అందుకున్న ఇన్‌స్పెక్టర్ కె.నరేందర్‌రెడ్డి అక్కడకు చేరుకుని జనాన్ని దూరంగా పంపించివేశారు. అన్ని చోట్ల సాయంత్ర 6 గంటల వరకు పోలింగ్ ముగిసింది. ఘాంసిమియాగూడలో 6.40 వరకు పోలింగ్ జరిగింది. రామంజాపూర్, చౌదరిగూడ గ్రామాల్లో ఆరు గంటల తర్వాత ఓటర్లు క్యూలో ఉండగా ఇక్కడ 6.20 వరకు పోలింగ్ పూర్తయింది.


కోకాపేటలో ఓటు వేసిన ముంగి జ్యోతి జైపాల్‌రెడ్డిలు


ఓటు హక్కును వినియోగించుకున్న రాజేంద్రనగర్ డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ రవికుమార్


ఓటు హక్కును వినియోగించుకున్న రాజేంద్రనగర్ యూత్ కాంగ్రెస్ అధక్షులు కొండకల్ల నాగేందర్ రెడ్డి దంపతులు


మణికొండలో పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు